Regd. No. H-18.

విడిప్రతి 30 పైసలు.

శుక్రవారం 30-4-71

ఇండ్లప్లాట్లు వేలం

నెల్లూరు టౌనులో జిల్లాకోర్టు ఎదుట షాపులకు, నివాసమునకు అనుకూలమైన 7 ప్లాట్లు మా ఆఫీసువద్ద మే 16 తేది సాయంత్రం 3 గం. కు వేలం వేయబడును. పాటలో పాల్గొన దలచినవారు రు. 1000 లు. డిపాజిట్టు కట్టవలెను.

వివరములకు:

గోల్డన్ గైడ్ సర్వీస్

(ఫోన్. నం. 1061.)

జిల్లాకోర్టు ఎదుట. నెల్లూరు 3.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 43 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 17

1-5-71 శనివారమునుండి

నెల్లూరు శ్రీ లీలామహల్ లో

THE IMPOSSIBLE YEARS

ది ఇంపాజిబుల్ ఇయర్స్

అత్యంత వినోదమైన కలర్ చిత్రము.

ఒక సందేహం

# సిండికేట్ -

## ఆశయాలు, విధానాలు ఒకటైనపుడు రెండు కాంగ్రెస్‌లు ఎందుకు?

పార్లమెంటు మధ్యంతర ఎన్నికలు రాజకీయపార్టీలలో, రాజకీయవాదులలో పెద్దగందరగోళాన్ని, అనిశ్చితస్థితిని కల్గించాయి. అనూహిత విజయాలను పొందిన ఇందిరమ్మ కాంగ్రెసును మినహాయిస్తే, తక్కినపార్టీలు చీకట్లో దారికోసం తడుముకలాడుతున్నాయా అనిపిస్తుంది. ముఖ్యంగా ఐక్యసంఘటనగా ఏర్పడిన నాలుగుపార్టీలు అంతరంగిక సంక్షోభాలతో కొట్టుమిట్టాడుతున్నాయి. ఈ పరిస్థితులు ఏపరిణామాలకు, ఫలితాలకు దారితీస్తాయోమరి!

స్వతంత్రపార్టీ అధ్యక్షుడు మసానీ రాజీనామా యిచ్చి వైదొలగాడు. రంగాగారి వొంటి మహానాయకుడు నిర్వేదంతో రాజకీయ అజ్ఞాతవాసానికిపోయారు. సంయుక్త సోషలిస్టుపార్టీ రెండుముక్కలై మళ్ళీ అతకబడింది; రాజ్‌నారాయణ్ 'సన్యాసి' అయ్యాడు. జనసంఘం బయటకు గంభీరంగానే వుందికాని, మునుపటి చైతన్యం కనపడదు; అదీ స్తబ్దతకులోనైవుంది. ఇక సిండికేట్ - పాత కాంగ్రెస్ - నడిసముద్రంలోవుందా అనిపిస్తుంది. నాయకులే వుత్సాహంగాలేరు. ఇదీ పార్టీల యీనాటి పరిస్థితి. ఈ అస్తవ్యస్తమైన పరిస్థితుల నుండి కోలుకొనేప్పటికి 1972 ఎన్నికలు ప్రత్యక్షమవుతవి!

### పరిశీలకుడు

ఇప్పుడు చర్చించదలచుకున్నది ముఖ్యంగా సిండికేట్ విషయమే. సిండికేట్‌కు సంబంధించి వస్తున్న సందేహమంతా దీని భవిష్యత్తేమిటి? దీని అవసరముందా? అనేది. ఈ సందేహం రావడం సహజమే. మేలో బొంబయిలో పాత కాంగ్రెస్ సమావేశం జరగబోతున్నది; కొత్తఅధ్యక్షుని ఎన్నిక జరగవలసివున్నది. ఈ సందర్భంలో ఆ పార్టీలో విభేదాలు పొడసూపుతున్నాయి. నిజలింగప్పగారి స్థానంలో అధ్యక్ష అభ్యర్థి ఎవరా అనేది. ఈ విషయంలో నాయకుల్లోనే ఏకాభిప్రాయంలేదు. ఈ విభేదం వ్యక్తుల విషయంలో అయితే పరవాలేదు; కాని ఆ వ్యక్తుల విధానాలు ఆదర్శాలనుబట్టి వున్నట్లుంది. రామసుభాగ్‌సింగ్ అభ్యర్థిత్వానికి రెండురకాల ఆక్షేపణలు వినవస్తున్నాయి. ఆయన వోడిపోయినవాడు కాబట్టి, అధ్యక్షుడుగా వుండడం తగదనేది ఒకటి. ఆయన భావాలు కాస్త అతిగా వుంటాయనేది ఇంకొకటి. అందువల్ల ఇంకొకరినెవరినైనా ఎన్నుకోవాలనే ఆలోచన వ్యక్తమవుతున్నది. మరికొందరు ముఖ్యులు పార్టీ అతివాద విధానాలను అనుసరించకుంటే వెళ్లిపోతాం అనే బెదరింపులు చేస్తు

—తరువాయి 6 వ పేజీలో

శ్రీ పెంచల నరసింహస్వామివారి

బ్రహ్మోత్సవములు

పెంచలకోన.

నెల్లూరుజిల్లా, రాపూరుతాలూకా, పెంచలకోనలో వేంచేసియుండు

శ్రీ పెనుశిల నృసింహస్వామివారి

బ్రహ్మోత్సవములు

6-5-71 తేదినుండి 11-5-71 తేదివరకు

పెంచలకోనలో పంచాహ్నికముగ అతివైభవముగ జరుగును. భక్తులెల్లరు విచ్చేయ ప్రార్థన 7-5-71 హనుమంతసేవ. 8-5-71 గరుడసేవ. 9-5-71 కళ్యాణము.

షరా: ప్రత్యేక సిటివసతులు - విద్యుద్దీపాలంకరణ ఏర్పాట్లు కలవు

ఎ. ఎల్. నరసింహయ్య,

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.



# గూడూరు కాలేజి దీనగాథ-

## ప్రోగుచేయబడిన ప్రజల విరాళాలతో పడిపోయిన ఈ పూరిపాకల్ని సెలవల్లోగా పునరుద్ధరిస్తేనే కాలేజి జరుగుతంది, లేకుంటే లేదు!

కుప్పకూలిపోయిన గూడూరు కాలేజి పూరిపాకలదృశ్యం చూడారుగదూ. గొడ్డి చెట్లు మొలిచే బంజరుభూమిమీద విసిరేసినట్లుగా నిర్మింపబడిన ఈ పూరిపాకల్లో ఇంతకాలం కాలేజిక్లాసులు వంటివి జరిగాయి మరి. శాంతినికేతనం విద్యాసంప్రదాయాలను మర్చిపోయిన మనం ఇంతకాలానికైనా పూరిపాకల్లో కాలేజీలు నడపగల్గుతున్నందుకు మనల్ని మనమే అభినందించుకొన్నాం. అందుకు సిగ్గుపడాల్సిన పన్లేదు.

మూలిగేనక్కపై తాటికాయపడ్డట్టు లేదా గోరుచుట్టుపై రోకటిపోటన్నట్టు ముందే క్లాసుగదులకు తగినవసతిలేక నానా ఇబ్బందులతో సతమతమవుతుండిన గూడూరుకాలేజి-ఇప్పుడు ఆ వున్న పూరిపాకలుకాస్త కుప్పకూలిపోతే ఏంకాను?

ఈ కాలేజికి శ్రీ నన్నపరెడ్డి కృష్ణారెడ్డిగారిచ్చిన 1½లక్షతో కల్పి మొత్తం 3లక్షల డబ్బు, 80 ఎకరాల స్థలం ఇచ్చారు ప్రభుత్వానికి గూడూరువాళ్ళు. స్థానిక గవర్నమెంటు సిరామిక్ ఇన్‌స్టిట్యూట్‌లో తాత్కాలిక వసతే శాశ్వతవసతై కూర్చున్నది. ఆ తర్వాత డిగ్రీ తరగతులొచ్చినపుడు ఈ ఇన్‌స్టిట్యూట్‌లోనే ఫిజిక్స్ కెమిస్ట్రీ లేబొరేటరీలు, పాలిటెక్నిక్ బిల్డింగ్‌లో జువాలజీ లేబొరేటరీ, లేబర్ కాలనీలోవున్న వొక్క బిల్డింగులోను బాటని లేబొరేటరీలుపెట్టి, ఇన్‌స్టిట్యూట్ కొలిమిలకు వెనకభాగంలో వున్న ఖాళీస్థలంలో 6 పాకవేసి ఇవే క్లాసుగదులుగా వాడుకొంటున్నారు.

గత సంవత్సరం విద్యార్థుల సంఖ్య 610 కి పెరిగింది, అందులో విద్యార్థినులు 120 మంది. అధ్యాపకులు కూడా 45 మందికి పెరిగారు. వీడో కళ్ళనీళ్ళ కుటవ దానికని 1½ సంవత్సరాలక్రితం 51½ వేల ఖర్చుతో గ్రామస్తులిచ్చిన 80 ఎకరాల ఖాళీస్థలంలో 13 పూరిపాకలేశారు. అదే మహాప్రసాదమంటూ వాటినే క్లాసు గదులుగా వుపయోగించుకొంటూ కాలేజిని ఇంతకాలం ఎట్లనో నెట్టుకొస్తున్నారు. లైబ్రరీ పాకలిచ్చి చీకటి కొట్లో ప్రతిష్ఠించబడ్డది. కొలిమిల్లో నుండి వచ్చే దూమాలితమైన పొగ క్లాసురూముల్లోకి వస్తునే వుంటుంది. ఈ పూరిపాకలుకూడా అప్పుడే చెదలుతిని జీర్ణశీర్ణమైపోయిన దూలాలతో, సూర్య చంద్రాదుల సాక్షాత్కారంచే కప్పులతో భయంకరంగా వుంటాయి. ఈ మధ్యనే వాటిపై విడవలికప్పి ఏదో నిలబెట్టారు.

కొత్తగాకట్టిన ఆ 13 పాకల్లో మొన్న గాలికి 6 పాకలు నేలమట్టమై పోయాయి,

—తరువాయి 6 వ పేజీలో

VISIT

**SUBODH AGENCIES**

6 A. C. BUILDINGS

**Trunk Road—NELLORE**

PHONE: 449.

FOR

**ALLWYN REFRIGERATORS**

**and**

**BOTTLE COOLERS**

**Available for Cash or On Hire Purchase.**

Bush & Nelco Radios & Transistors

ARCO AIR CONDITIONERS

U-FOAM BEDS & PRODUCTS

GULMARG AIR COOLERS

KILLICKS PRESSURE COOKERS

IN

10 Lts. 8.5 Lts. 7 Lts. 5.5 Lts. & 4 Lts.

with Alluminum or Stainless Steel Containers

Repairs to all kinds of Refrigerators undertaken with up-to-date machinery

